# సుడిగాలి - ఎదురుగాలి

*** రచన: టి. జోగారావు ***

ఆఖరికి ఆపూటకి గడవనివాళ్లు సహా ఒక్క అడుగైనా ఇవతల వెయ్యడానికి సాహసించలేక తహతహలాడి పోతూ వాళ్ళపంచ క్రిందా వీళ్ళపంచ క్రిందా పడిగాపులు పడిపోతున్నారు.

అలా ప్రతిప్రాణీ బెదిరి బెక్కురిలి పోతున్నాదని హేళన చెయ్యడానికో, కాస్త చల్లబడిపోతే చాలు నిర్దాక్షిణ్యంగా తమ్మనలిపి నలగ్రద్రొక్కే నరులకు తగిన శిక్ష అవుతోందనే సంతోషాన్ని పట్టలేకో, ఆవిధంగా తాత్కాలిక ఖైదును తమ పక్షంవారికి విధించిన ఆ సూర్యభగవానునికి తమ సానుభూతిని తెలుపుదు చెయ్యడానికో, ఎందుకో గాని,—జట్లు జట్లుగా ఒక్కుమ్మడిని పైకిలేవడం,—సుళ్ళుతిరగడం,—ఒక గుంపుని ఇంకోగుంపు కలుసుకోవడం,—ఒకటేమిటి, చిత్తం వొచ్చినట్లు చెలరేగడం మొదలెట్టేయి, ఆ గ్రామాన్ని రమారమి రెండు పేటలుగా చీల్చిన విశాలమైన మైదానం మీది ఇసుక రేణువులు—

ఈ పేట వదిలి ఈ దిగుచోటుదాటి, ఎగబడితే, మళ్ళా ఆ దిగుచోటుమీదుగా దిగబడి ఆ పేట మొదాట వున్న మొక్కతోట చేరిన్దాకా ఒక్కతాటి మొక్కయినా తటసపడని ఆ బట్టబయలులో, పైన నెత్తినీ క్రింద కాళ్ళనీ మాడ్చే ఆ మిడమిడ ఎండలో, దారీ తెన్నూ తెలుసుకో వీల్లేకుండా అదురూ బెదురూ లేక నలుమూలల్నుంచి దాడి సల్పే ఆ ధూళిదుమారంలో లీనమై మానవశేకినంతా ప్రదర్శించడానికి పూనుకొన్నాడేమో అన్నట్లు, అంతగా శిథిలం కాకపోయినా, అడపా తడపా అతుకులపాల్పడ్డ ఆకు చెప్పులపైన ఆరోహించిన మానవవిగ్రహం ఆమార్గాన్నే సాగడం ప్రారంభించింది. నడకలోని వడివల్ల మాటిమాటికి ముందు వెనకలకి ఊగిసలాడుతుండే పైమీది బట్టసందుల్లోంచి తొంగిచూస్తున్న పుస్తకాలకట్టని గట్టిగా బాహుమూలాన్ని అదిమిపట్టి వుంచి మరీన్ని.

అంతకన్నా అధికుణ్ణి నేను సుమా అని రుజువు చేయడానికేమో అన్నట్లు అతగాడి కెదురుగుండా; ఆపాత్రాం: పాదరక్షల ఉపయోగాన్ని ముఖా ఉపేక్షింపకుండా అడుగులు పెడుతున్నాడది ఇంకో నరాకారం.

ఒకళ్ల నొకరు తారసిల్లగానే, ఏం వుంది, ఇక, ఎవరిదార్ని వారు దిగబడిపోతే తమ ప్రజ్ఞ ప్రకటితమయేదెలాగ, తన సహస్ర కిరణాల్ని ప్రసరించి సాక్షీభూతి అయిన ఆ సూర్యభగవానుడు ఆ మాత్రం చాటకపోతాడా తమ పేరు ప్రతిష్ఠల్ని. అని వూహించేడేమో అన్నట్లు, ఆ ఇద్దర్లో అధిక ప్రజ్ఞావంతుడైన పాదచారి రెండో ఆసామీని పలకరించేడు, "ఓహో! మంచి సమయానికే మీదర్శన భాగ్యం, ఇపుడిపుడే మీమాట తలుచుకుంటూండగా,—' అని సంబోధిస్తూ.

"ఊఁ! ఇక కట్టిపెట్టండోయి, ఆ భట్రాజు పొగడ్తలూ, ఎవరికి తెలీని వమట్కారాలివి" అంటూ అందుకున్నాడతడు.

"అవున్లెండి! మిమ్మల్ని నడ వెందుకు! అయినా, ఇలాంటి స్వల్పవిషయాల్లోకూడా అడ్డు తగుల్తుందనుకోలేదు ఆ శుక్రభుక్తి, శనిమహాదశలో, ఎంత వ్యయస్థితుడైనా! నిన్నటికి నిన్ననూ అలాగే అయింది. ఇపుడో,..."

"అన్నా! విషయం తేల్చరుగదా! ఇపుడొచ్చిన చిక్కేవిటి? ఆడొంక తిరుగుడంతా విడిచి, ముక్కుకి సూటిగా నడుద్దురూ, చంపక!" అంటూ విసుక్కున్నాడు.

నిలుచున్నచోట్నే నిలబడలేక అడుగులు మార్చుకుంటూ, ఆ ఎండదెబ్బనించో, మరెందు చేతో గుడ్లమీద అలుముకొంటూన్న నీటితెరని బట్టకొంగుతో తొలగిస్తూ,—"నే చెప్పేదేం వుంది లెండి, మీరే గ్రహించండి, అరూఢం చూసి! ఇపుడు,—" అంటూండగానే,—"మిడసథలగ్నం, చాలా పసందుగావుంది, చెప్పేదేం వుంది! రండి, రాత్రికి మాయింటికి, సావకాశంగా చూసుకుందాం" అంటూ రెండడుగులు ముందుకు వేయబోయేడు అతగాడు.

కాని, ఇతగాడు కదలనిస్తేనా? "అడిగిన ప్రశ్న ఇపుడు; అపుడు మళ్ళా లగ్నం వ్యత్యాసంరాదా?

గ్రహాకట్టంతా నే చెబుతాను లెండి! ఎంత, కొంచెం ఓపికపట్టేరంటే, అనుక్షణంలో అవగాహన చేసుకుంటారు!...మరి, లగ్నం వృశ్చికం కదా, కార్యస్థానాధిపతి,..."

"ఉ! సరె! ఏదో కార్యార్థమై వెళుతున్న వుడా పలుకు ఎందుకని నేనూరకున్నా విన్నారు కారు. నాకేం! అంతా చూడ సొంపుగా వుంది. ఏదో వోస్తువు పారేసుకున్నారు, పాపం! ఏం?"

"నిజవేన్లెండి! ఇంటిల్ పాదీ నిన్నట్నుంచి వలేసి మరీ గాలిస్తున్నాం! మాదుర్దినం! పోనీ వూరుకుందామంటే, మిమ్మల్ని మోసపుచ్చేనని, మీరది పోయిందన్నా నమ్మతారో లేదోనని'..." అని గుటకలువేసి, మాటల్ని నముల్తూ, తెలతెల బోయి అతగాడి కళ్ళల్లోకి చూస్తూ నిలబడి పోయేడు.

ఇతగాడి చూపుల్ని మహానిదానంగా పరిశీలిస్తూ, ''అయితే, కొంపతీసి, నేను ప్రాణపదిలంగా కాపాడుకుంటూ వస్తూన్న నా 'ఫలప్రదర్శిని' కాదుగదా! అన్నాడు, జబాబుకి చెవుల్ని సంపూర్ణ జాగ్రతావస్థలో వుంచి.''

"మరోటేదైనా అయితే నేనంత లక్ష్యపెట్టకనే పోదును. అదే కనబడకపోబట్టే..." అంటూండగానే ఒక సుడిగాలి గిర్రున తిరుగుతూ వచ్చి అతగాడ్ని చుట్టు ముట్టింది, ఎవర్ని?-ఆ పుస్తకం హక్కుదార్ణి!

తన దృష్టుల్ని బాగా సారించి! నిదానంగా పరిశీలించి, పెదిమవిరిచి, 'పాపం!' అని వగచి, "అవును! గ్రహబలిమి అలాంటిది! ప్రశ్నలగ్నానికి అష్టమ శనిదోషం బాగా పుట్టింది! రామ! రామ! ఏంచేస్తారు, మరి!—కాగా, మిత్రక్షేత్రానికి మాత్రం గురుబలం ప్రబలంగానే వుంది. అంతగా దొరక్కపోతే, రేపు మర్నాటిలో తెప్పించి ఇచ్చేయండి, నాకు చాలా అవుసరంగా వుంది." అని అంటూ, ముద్దాయిపైన నేరాన్ని రూఢిపరుస్తూ శిక్ష విధించి లేచిపొయ్యే న్యాయాధిపతిలాగ ముందుకు సాగిపోయేడు అతగాడు.—

ఆ వెనువెంటనే, పెద్ద ధ్వని చేస్తూ మధ్యకు వచ్చి, మరితడ్ని ముందంజవేయనిచ్చింది కాదు— ఎక్కడ్నుంచి వచ్చిపడిందో గాని, ఆ ఎదురు గాలి!—


పురాతనపు చేతిపనులకు ప్రాణం పొయ్యండి! గాంధిమహాత్ముని గౌరవించండి!!

కఱువు, కఱువు, ప్రతిచోటా కాగితాల కఱువు! మన దేశంలో
ప్రతివాడూ ప్రతియింటా కాగితం తయారుచేయడానికిదే సమయం!

ఈపనిలో దోవ చూపించడానికి "చేతితో కాగితము చేయుట" అనే పుస్తకం చదవండి. కావలసిన వివరాలతో, అనుభవశాలి, వార్ధాలో శిక్షణపొందిన పత్రనిర్మాణప్రవీణుడిచే వ్రాయబడినది. అందులో 11 బొమ్మలున్నాయి. ప్రత్యేకాధ్యాపకుడు అనవసరం. జాగ్రత్తగా పుస్తకం చదివితే చాలును. ప్రజానీకానికి పనికొచ్చే దేశభాషాపుస్తకం ఇది ఒక్కటే.

దర రు. 0—12—0 పోస్టేజి ప్రత్యేకం.

ప్రతి ఆంధ్రజిల్లాలోను అమ్మకానికి ఏజెంట్లు కావాలి.
స్టాంపుతో దరఖాస్తుచేస్తే షరతులు పంపుతాము.

ఆశుకవితా వినోద విద్వాన్ వేంకటసుబ్బరాఘవకవి బి.యే., యల్.టి., బి.యస్.సి., పి.ఓ.యల్., గారి గ్రంథాలుకూడా మావద్ద దొరకును.

| గద్యం : | పద్యం : | నాటకం : |
|---|---|---|
| స్వారోచిషుఁడు | సర్వమధురము | కాంతిమతీ పుష్పదంతము |

పోస్టేజి కాక ఒక్కొక్కదాని క్రయం రు. 0—12—0.

వివరములకు :—

దిజూపిటర్ ట్రేడింగ్ కంపెనీ,
పబ్లిషర్స్, & బుక్ సెల్లర్స్.
174, రాసప్పచెట్టి స్ట్రీట్ :: పార్కుటౌన్, మద్రాసు.